క్లుప్తంగా

బ్రోచర్ ఆవిష్కరణ



స్టేషన్ మహబూబ్‌నగర్: జీకే మాస్టర్ షోటోకాన్ కరాటే డూ ఇండియా ఆధ్వర్యంలో వచ్చే నెల 2న జడ్చర్ల పట్టణంలో 21వ నేషనల్ లెవల్ ఇన్విటేషన్ కరాటే చాంపియన్‌షిప్ నిర్వహిస్తున్నట్లు టోర్నీ చీఫ్ ఆర్గనైజర్ సయ్యద్ అశ్వాక్ తెలిపారు. బుధవారం హైదరాబాద్‌లో కరాటే చాంపియన్‌షిప్ బ్రోచర్లను సినీహీరో సుమన్ ఆవిష్కరించారు. కరాటే చాంపియన్‌షిప్‌ను విజయవంతంగా నిర్వహించాలని నిర్వాహకులకు సూచించారు. అశ్వాక్ మాట్లాడుతూ ఈ కరాటే టోర్నమెంట్‌లో వివిధ రాష్ట్రాల నుంచి కరాటే విద్యార్థులు పాల్గొంటారని తెలిపారు. కార్యక్రమంలో జీకే మాస్టర్ షోటోకాన్ ఆలిండియా సెక్రటరీ, సీనియర్ కరాటే మాస్టర్ ఇలియాజ్ బిన్ సిద్దిఖీ, కరాటే మాస్టర్ వెంకటేశ్ పాల్గొన్నారు.

దేవరకద్రలో నగర సంకీర్తన



దేవరకద్ర: మండల కేంద్రంలో ధనుర్మాసం పురస్కరించుకుని నగర సంకీర్తన నిర్వహించారు. బుధవారం పట్టణంలో భజన మండలి సభ్యులతో పాటు పలువురు బాలబాలికలు నగర సంకీర్తన చేస్తూ వీధుల్లో తిరిగారు. తెల్లవారుజామున 4గంటల నుండి ఉదయం 6 గంటల వరకు భజనమండలి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ధనుర్మాసం ముగిసేవరకు నగర సంకీర్తన కొనసాగుతుందని భజనమండలి సభ్యులు తెలిపారు.

రామలింగేశ్వరుడి సన్నిధిలో న్యాయమూర్తి రాధిక




అడ్డాకుల: మండలంలోని కందూర్ సమీపంలో స్వయంభూగా వెలిసిన శ్రీరామలింగేశ్వర స్వామి దేవాలయాన్ని బుధవారం సబ్‌కోర్టు సివిల్ జడ్జి రాధిక కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. ఆలయ పూజారులు ఆమెకు ఘనస్వాగతం పలికారు. శివలింగానికి అభిషేకం చేయించారు. అనంతరం గౌరమ్మ ఆలయంలో అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయ ఆవరణలో ఉన్న కల్పవృక్షం చుట్టూ ప్రదక్షిణలు చేశారు. పండితులు తీర్థ ప్రసాదాలను అందజేశారు.

హెచ్‌ఎంపై దాడి కిరాతక చర్య



మహబూబ్‌నగర్ రూరల్: దళిత హెచ్‌ఎంపై దుండగులు దాడిచేయడం కిరాతకచర్య అని కేవీపీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం.కుర్మయ్య, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ సింగిరెడ్డి పరమేశ్వర్, బహుజన మహనీయుల శోభయాత్ర జిల్లా అధ్యక్షు డు పాతూరు రమేష్ అన్నారు. బుధవారం ఆయా సంఘాల ఆధ్వర్యంలో పాతపాలమూరు జైభీమ్ చౌరస్తాలో ధర్నా నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడారు. దళిత ప్రధానోపాధ్యాయుడిపై దౌర్జన్యం చేసిన దుండగలను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ దుశ్చర్యకు పాల్పడినవారిపై అట్రాసిటీ కేసు నమోదు చేయాలని అన్నారు. కేవీపీఎస్ పట్టణ కార్యదర్శి ఆది విష్ణువర్ధన్, నాయకులు వేణు, శ్రీను, రాజు, గిరి, నాగరాజు, తిరుమలేష్, బాలయ్య పాల్గొన్నారు.

రాష్ట్ర కమిటీలో నర్సింహులుకు చోటు



మిడ్జిల్: ఇటీవల నల్లగొండలో జరిగిన టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్రస్థాయి మహాసభల్లో మిడ్జిల్‌కి చెందిన మహబూబ్‌నగర్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా పనిచేస్తున్న ఆర్.నరిసంహులుకు రాష్ట్ర కమిటీలో చోటు దక్కినట్లు టీఎస్‌యూటీఎఫ్ మండలాధ్యక్షుడు వెంకటయ్య తెలిపారు. ఆయన ఎంపికపై నాయకులు రమేష్, లక్ష్మయ్య, శ్రీనువాసులు, జానకమ్మ, ప్రియాంక, ప్రభావతి హర్షం వ్యక్తం చేశారు.



జడ్చర్లలోని వేంకటేశ్వరస్వామి దేవాలయంలో బారులుదీరిన భక్తులు



మయూరీ పార్క్‌లో పర్యాటకులు



ఘనంగా న్యూఇయర్ వేడుకలు

- కిటకిటలాడిన దేవాలయాలు
- చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు
- కేక్‌లు, మిఠాయిల పంపిణీ

సాక్షి నెట్‌వర్క్: మహబూబ్‌నగర్ జిల్లా వ్యాప్తంగా బుధవారం కొత్త సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించారు. తెల్లవారుజామునే ఆలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. ఆలయాలన్నీ భక్తులతో కిటకిటలాడాయి. క్రైస్తవులు చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం కేక్‌లు కట్‌చేసి స్వీట్లు పంపిణీ చేసుకొని ఒకరికొకరు న్యూఇయర్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. మహబూబ్‌నగర్ పట్టణంలో కాంగ్రెస్ పార్టీ క్రిస్టియన్ మైనార్టీ పట్టణ అధ్యక్షుడు శామ్యూల్ దాసరి ఆధ్వర్యంలో ప్రేమ్‌నగర్‌లోని ఎమ్మాన్యుయేల్ మినిస్ట్రీస్‌లో న్యూఇయర్ వేడుకలను నిర్వహించారు. అందరికీ శుభాలు కలగాలని పాస్టర్లు ప్రార్థనలు చేశారు. శామ్యూల్ దాసరిని ఘనంగా సన్మానించారు.కార్యక్రమంలో ఎమ్మాన్యుయేల్ మినిస్ట్రీస్ పాస్టర్ ప్రేమ్‌రాజ్, మేరి ఎస్తెరురాణి, దాసరి ప్రసాద్, ప్రవీణ్ పాల్గొన్నారు.

■ జడ్చర్ల మండలంలోని 44వ నంబర్ జాతీయ రహదారిపై గొల్లపల్లి వద్ద ఉన్న లలితాంబికా దేవాలయంలో భక్తులు పెద్దసంఖ్యలో దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ పరిసర గ్రామాలతోపాటు హైవేపై వెళ్లే వాహనదారులు సైతం అమ్మవారిని దర్శించుకున్నారు. తెల్లవారుజాము నుంచే భక్తులు దర్శనం కోసం బారులు తీరారు. భక్తుల రాక పురస్కరించుకుని నిర్వాహకులు బారికేడ్లు ఏర్పాటుచేశారు. పట్టణంలోని వేంకటేశ్వర స్వామి దేవాలయం, మండలంలోని గంగాపురం లక్ష్మీచెన్నకేశవ స్వామి ఆలయాల్లో సైతం ప్రత్యేక పూజలు చేశారు. క్రీస్తురాజు దేవాలయంలో ప్రత్యేక ప్రార్థనలు చేసి కేక్ కట్‌చేసి స్వీట్లు పంపిణీ చేశారు. యంబి బేథని చర్చిలో హైదరాబాద్‌కు చెందిన రెవ. సాలమన్‌రాజ్ నూతన ఏడాది సందేశమిచ్చారు.



నవాబుపేట సాయి దేవాలయం వద్ద భక్తుల సందడి

■ మహమ్మదాబాద్ మండల కేంద్రంలోని శివాలయం, గంగర్లపాహడ్ ఆంజనేయస్వామి, అయ్యప్పకొండ, గాధిర్యాల్ వీరాంజనేయస్వామి ఆలయాల్లో భక్తుల ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. అయ్యప్పకొండ కాంతిమల శిఖరంపై అయ్యప్పకు నెయ్యితో అభిషేకం చేసి ఏకోనిలావదు నెట్టాంబడిపై మెట్ల పూజచేసి పడిని వెలిగించారు.

■ నవాబుపేట మండలంలోని మైసమ్మ దేవాలయం, గురుకుంట గ్రామ సమీపంలో ఉన్నా షిరిడి సాయి దేవాలయంలో ప్రజలు ప్రత్యేక పూజలు చేశారు.

■ చిన్నచింతకుంటలోని ఎస్సీ కమ్యూనిటీ హాల్‌లో సోషల్ వర్కర్ ఎంబీడీఓ సెక్రెటరీ ఎస్.శేఖర్, అప్పంపల్లి సింగిల్‌విండో అధ్యక్షుడు సురేందర్‌రెడ్డి 200మంది వృద్ధులకు, వితంతులకు దుస్తులు పంపిణీ చేశారు. నెల్లికొండి, లాల్‌కోట, ఉంద్యాల గ్రామాల్లో కేక్ కట్‌చేసి వేడుకలు జరుపుకున్నారు. చిన్నవడ్డేమాన్‌లో ఆకలి బువ్వ సేవాసమితి ఆధ్వర్యంలో కేక్‌ను కట్‌చేసి చిన్నారులకు పంచిపెట్టారు.

■ దేవరకద్ర మండలంలోని చిన్నరాజమూర్ ఆంజనేయస్వామి దేవాలయంలో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవస్థానం వారు భక్తులకు క్యూ లైన్లను ఏర్పాటు చేసి దర్శనాలు చేయించారు.

■ చిన్నచింతకుంట మండలంలోని వివిధ గ్రామాల్లో నూతన సంవత్సర దినోత్సవ వేడుకలను బుధవారం ప్రజలు ఘనంగా నిర్వహించుకున్నారు. అనంతరం గ్రామంలోని ఆలయలలో ప్రజలు దర్శించుకోని ప్రత్యేక పూజలు చేశారు.



దేవరకద్రలో కేక్ కట్ చేస్తున్న చిన్నారులు



మహబూబ్‌నగర్‌లో శామ్యూల్ దాసరిని సన్మానిస్తున్న క్రైస్తవులు



చిన్నచింతకుంటలో వృద్ధులకు దుస్తులు పంపిణీ చేస్తున్న సింగిల్‌విండో అధ్యక్షుడు సురేందర్‌రెడ్డి



జడ్చర్లలోని గంగాపురం లక్ష్మీచెన్నకేశవస్వామి ఆలయం..



మహమ్మదాబాద్‌లో అయ్యప్పకొండపై పడిపూజ



పిల్లలమర్రిలో..



హ్యాపీ న్యూఇయర్ అంటూ కేరింతలు కొడుతున్న చిన్నారులు

రాజ్యాధికారం వైపు అడుగులు వేయాలి

మహబూబ్‌నగర్ రూరల్: బహుజనులు రాజ్యాధికారం వైపు అడుగులు వేయాలని మాల మహానాడు ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు కానుగడ్డ యాదయ్య అన్నారు. బుధవారం స్థానిక అంబేడ్కర్ చౌరస్తాలో భీమా కోరేగావ్ శౌర్య దివాస్ 207వ దినోత్సవం సందర్భంగా భారత జాతీయ మాల దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుడూ దళితుల ఆత్మగౌరవ పోరాట విజయమే భీమా కోరేగావ్ అని అన్నారు. 1818లో మహర్ బెటాలియన్ సైనికులు చేసిన వీరోచిత పోరాటానికి గుర్తుచేస్తూ భీమా కోరేగావ్ దివాస్ జరుపుకుంటారన్నారు. నాయకులు బాలరాజు, ఎడ్ల కృష్ణయ్య, ఎం.బాలరాజు, చెన్నయ్య, యాదయ్య, రాములు, శ్రీనివాసులు, చెన్నయ్య, వెంకట్రాములు పాల్గొన్నారు. మాలల చైతన్య సమితి వ్యవస్థాపక రాష్ట్రఅధ్యక్షుడు కేశవులు ఆధ్వర్యంలో అంబేడ్కర్‌చౌరస్తాలో యుద్ధవీరుడు సిద్ధునాగ్ చిత్రపటానికి నివాళులర్పించారు.



భీమా కోరేగావ్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న మాల మహానాడు నాయకులు

16న శివస్వాముల మాలధారణ

జెడ్పీసెంటర్ (మహబూబ్‌నగర్): జిల్లాలో శివ దీక్ష స్వీకరించే శివస్వాముల మాలధారణ ఈనెల 16వ తేదీ నుంచి ప్రారంభం కానున్నట్లు శివస్వాముల సేవాసమితి ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు గోనెల వెంకటరాములు బుధవారం ఒకప్రకటనలో తెలిపారు. ఫిబ్రవరి 4 రథ సప్తమిరోజు అర్ధమండల కాలం 21 రోజులు మాల వేయవచ్చన్నారు.

క్రీడలతో ఆరోగ్యకర జీవితం



కోటకొండలో క్రికెట్ పోటీలు ప్రారంభిస్తున్న కాశీనాథ్

నారాయణపేట రూరల్: ప్రతిరోజు ఆటలు ఆడటం వల్ల శారీరక దృఢత్వంతో పాటు మానసిక ప్రశాంతత లభిస్తుందని పీవైఎల్ రాష్ట్ర మాజీ అధ్యక్షులు కాశీనాథ్ అన్నారు. మండలంలోని కోటకొండ గ్రామంలో క్రికెట్ టోర్నమెంట్‌ని బుధవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. చిన్నతనం నుంచే పాఠశాలల్లో చదువుతోపాటు క్రీడలకు ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. యువత క్రికెట్ తో పాటు మిగిలిన అన్ని రకాల ఆటలపై శ్రద్ధ చూపించాలన్నారు. చెడు వ్యసనాలకు బానిస కాకుండా మంచి అలవాట్లను ప్రారంభించాలన్నారు. క్రీడల్లో ప్రతిభ కనబరిస్తే ఉజ్వల భవిష్యత్ ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ విజయలక్ష్మి, నాయకులు సాయికుమార్, గౌస్, వెంకటేష్, చెన్నారెడ్డి, నారాయణ, నరసింహ, అంజి, వెంకటప్ప తదితరులు పాల్గొన్నారు.

అధినేతలను కలిసిన దేవరకద్ర నాయకులు



సీఎం రేవంత్‌రెడ్డికి న్యూఇయర్ శుభాకాంక్షలు తెలుపుతున్న ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి



కేటీఆర్‌కు కొత్త సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతున్న మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి

దేవరకద్ర: నూతన సంవత్సరం సందర్భంగా బుధవారం దేవరకద్ర నియోజకవర్గానికి చెందిన నాయకులు తమ పార్టీల అధినేతలను కలిశారు. దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి సీఎం రేవంత్‌రెడ్డిని హైదరాబాద్ జూబ్లీహిల్స్‌లోని ఆయన నివాసంలో కలిశారు. ఈ సందర్భంగా సీఎంకు పూలబొకేను అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

■ జీకేఆర్ ఫౌండేషన్ చైర్మన్ కోన రాజశేఖర్, దేవరకద్ర మండల నాయకులు రాంపాండు, లక్ష్మీకాంత్ రెడ్డి, వెంకటేశ్ ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డిని హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో కలిశారు. శాలువాతో సత్కరించి పూలబొకేను అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

కేటీఆర్‌కు శుభాకాంక్షలు..

హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి కలిసి పూలబొకేను అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

మౌలానా హస్రత్ మోహానీ సేవలు మరువలేం

స్టేషన్ మహబూబ్‌నగర్: స్వాతంత్య్ర పోరాటంలో మౌలానా హస్రత్ మోహానీ సేవలను మరువలేమని ముస్లిం సంఘాల ప్రతినిధులు అన్నారు. మిల్లీమహాజ్ మహబూబ్‌నగర్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని సంస్థ కార్యాలయంలో బుధవారం హస్రత్ మోహానీ జయంతి సందర్భంగా స్మారక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ హస్రత్ విద్యార్థి దశ నుంచి బ్రిటీష్ పాలకులపై తీవ్రమైన నిరసన వ్యక్తం చేశారన్నారు. ఉర్దూఏమౌల్లా పత్రికా ద్వారా ముస్లింలను భారత స్వాతంత్య్ర పోరాటంలో భాగస్వాములను అయ్యేందుకు ప్రేరేపించారన్నారు. మిల్లీమహాజ్ చీఫ్ ప్యాట్రన్ ఖాజా ఫయాజుద్దీన్ అన్వర్‌పాషా, కన్వీనర్ తఖీ హుస్సేన్, జామియా మజీద్ కమిటీ అధ్యక్షుడు మహ్మద్ అహ్మద్‌అలీ సనాతోపాటు ముస్లిం సంఘాల ప్రతినిధులు మిర్జా ఖుద్దూస్‌బేగ్, మోసీన్‌ఖాన్, తయ్యబ్ బాష్వార్, హాఫిజ్ ఇద్రీస్, అబ్దుల్లా సున్నీ, సయ్యద్ నయీమ్ ఇమ్రాన్, మహ్మద్ మొయిజ్, మహ్మద్ అబ్దుల్ సమీ, మహ్మద్ జమీరుద్దీన్, బషీర్ ఖాద్రీ, ఇమ్రాన్ ఖురేషి తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మిల్లీమహాజ్ చీఫ్ ప్యాట్రన్ ఖాజా ఫయాజుద్దీన్ అన్వర్‌పాషా

హౌసింగ్‌బోర్డు పార్కు కార్యవర్గం ఎన్నిక

జడ్చర్ల టౌన్: మున్సిపాలిటీ పరిధిలోని హౌసింగ్‌బోర్డు కాలనీలో ఉన్న పార్కు కార్యవర్గం బుధవారం ఎన్నుకున్నారు. గౌరవాధ్యక్షుడిగా ఆనంద్‌రెడ్డి, అధ్యక్షుడిగా వెంకటస్వామి, ఉపాధ్యక్షులుగా నాగయ్య, రామకృష్ణారెడ్డి, శ్యాంసుందర్‌యాదవ్, ప్రధానకార్యదర్శిగా జనార్దన్, కోశాధికారిగా సాంగ్‌దేవ్, కార్యదర్శులుగా రవికుమార్‌గౌడ్, శ్రీనివాస్, శేఖర్, హన్మంత్‌రెడ్డి, సలహాదారులుగా బుక్క వెంకటేశం, బాలస్వామి, వెంకట్రాంరెడ్డి, వినోద్, మల్లేష్‌ను ఎంపిక చేశారు. పార్కులో దీపాల ఏర్పాటు, వాకింగ్ ట్రాక్‌కు టైల్స్, పూలమొక్కల పెంపకం, సీసీ కెమెరాల ఏర్పాటు, జిమ్ ఏర్పాటుకు నూతన కార్యవర్గం పాటుపడాలని నిర్ణయం తీసుకున్నారు.

ఆస్పత్రిలో పండ్లు పంపిణీ

నవాబుపేట: కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధానకార్యదర్శి బంగ్లరవి జన్మదిన వేడుకలను బుధవారం మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన అభిమానులు అంబేడ్కర్ చౌరస్తాలో కేక్ కట్‌చేశారు. అలాగే ఆస్పత్రిలో పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో రాజు, నరేష్, వెంకటేష్, నర్సింహులు, రాజ్‌కుమార్ తదితరులున్నారు.

చికెన్ వ్యర్థాలతో ప్రాణాలకు ముప్పు

అడ్డాకుల: అడ్డాకుల శివారులోని ఉన్న ఓచికెన్ పరిశ్రమ ద్వారా వెలువడే వ్యర్థాలతో ప్రజల ప్రాణాలకు ముప్పు పొంచిఉందని బీసీ పొలిటికల్ జేఏసీ చైర్మన్ రాచాల యుగంధర్‌గౌడ్ అన్నారు. బుధవారం మండలంలోని బలీదుపల్లిచెరువు వద్ద చికెన్ పరిశ్రమ నుంచి వచ్చే వ్యర్థాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా రాచాల మాట్లాడుతూ ఈకంపెనీపై పొల్యూషన్ కంట్రోల్‌బోర్డు అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కంపెనీ వ్యర్థాలను పొలాల్లో వదలడంతో బలీదుపల్లి, పెద్దమునుగల్‌ఛేడ్ వాగులో చేరి అక్కడినుంచి సరళాసాగర్ మీదుగా రామన్‌పాడు ప్రాజెక్టులోకి చేరుతున్నాయని తెలిపారు. తాగునీటిలో వ్యర్థాలు చేరడంతో ప్రజలు రోగాలబారిన పడుతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. అధికారులు స్పందించి పరిశ్రమ నిర్వాహకులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో తిరుపతయ్యయాదవ్, వెంకటన్నగౌడ్, అంజన్నయాదవ్, దేవర శివ, రమేష్ సాగర్, మల్లేష్ యాదవ్, మ్యాదరి రాజు, మహమూద్ ఉన్నారు.

అబ్దుల్ ఖాదర్ దర్గాలో మున్సిపల్ చైర్మన్ ప్రార్థనలు



మహబూబ్‌నగర్ మున్సిపాలిటీ: జిల్లా కేంద్రంలోని అబ్దుల్‌ఖాదర్ దర్గాలో ఉర్సును పురస్కరించుకుని బుధవారం రాత్రి మున్సిపల్ చైర్మన్ ఎ.ఆనంద్ కుమార్‌గౌడ్ ప్రత్యేక ప్రార్థనలు చేశారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు ఉమర్‌పాషా, మునీరుద్దీన్, కాంగ్రెస్ నాయకులు హన్మంతు, రాషెద్, అంజాద్, ఖాజాపాషా, సాయిబాబు, సంజీవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కాలనీ అభివృద్ధికి కృషి చేయాలి

ఏనుగొండ బైపాస్ చౌరస్తాలోని వినాయకనగర్ కాలనీ అభివృద్ధికి సంక్షేమ కమిటీ సభ్యులు కృషి చేయాలని మున్సిపల్ చైర్మన్ ఎ.ఆనంద్‌కుమార్‌గౌడ్ అన్నారు. బుధవారం కాలనీ సంక్షేమ కమిటీకి చెందిన క్యాలెండర్‌ను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆనంద్‌కుమార్‌గౌడ్ మాట్లాడుతూ కాలనీవాసులంతా కుల మతాలకతీతంగా ఐకమత్యంతో కలిసిమెలిసి ఉండాలన్నారు. కార్యక్రమంలో కాలనీ సంక్షేమ కమిటీ అధ్యక్షుడు జి.టి.నరేందర్, ప్రధాన కార్యదర్శి వెంకట్రాములు, కార్యనిర్వాహక అధ్యక్షుడు ఎస్.వెంకటేష్, కోశాధికారి శ్రీనివాస్‌ఆర్య, కార్యనిర్వాహక కార్యదర్శులు రాఘవేందర్‌గౌడ్, రాజేందర్‌రెడ్డి, ఆంజనేయులు, ప్రచారకార్యదర్శులు టి.అంజిత్, వెంకట్‌రమణ, నవీన్ పాల్గొన్నారు.

అయ్యప్ప నామస్మరణతో మార్మోగిన అయ్యప్ప కొండ



నవాబుపేట: మండలంలోని యన్మన్‌గండ్ల సమీపాన ఉన్న అయ్యప్ప కొండ అయ్యప్ప నామస్మరణతో మార్మోగింది. బుధవారం అయ్యప్ప సేవా సమితి ఆధ్వర్యంలో మహా పడిపూజను నిర్వహించారు. ఈ సందర్భంగా తిరుమల తిరుపతి దేవస్థానం పూజారి వెంకటేశ్వరశర్మ నిర్వహించిన పడిపూజలో భక్తులు అధికసంఖ్యలో పాల్గొన్నారు. ఈసందర్భంగా అయ్యప్ప స్వామి పదునెట్టంబడి, కలశ ఊరేగింపు నవాబుపేట నుంచి ప్రారంభం కాగా ఆభరణాల ఊరేగింపు యన్మన్‌గండ్ల గ్రామం నుంచి చేపట్టారు. నవాబుపేట. యన్మన్‌గండ్ల గ్రామాలు భక్తి పారవశ్యంలో మునిగితేలాయి.

మీకు సాక్షి దినపత్రిక అందడంలో ఏమైనా ఇబ్బందులున్నా, లేక సాక్షికి బదులుగా ఇతర దిన పత్రికలు వేస్తున్న యెడల ఈ ఫోన్ నెంబర్లకు ఉదయం 7-00 గం॥ల నుండి రాత్రి 8-00 గం॥ల లోపు తెలుపగలరు. వెంటనే చర్యలు తీసుకోబడును.

ఎస్.రాజేందర్ గౌడ్, ACM - 9618066349 టోల్‌ఫ్రీ నెం.: 1800 270 1083
మహబూబ్‌నగర్ మహ్మద్ తౌసిఫ్ అలీ - 73969 95582
కోస్గి కె. రమేష్ - 99486 98552
జడ్చర్ల సి. అంజనేయులు - 80966 88450

సాక్షి
పాఠక మహాశయులకు విజ్ఞప్తి

మీరు సాక్షిలో వివాహ, జన్మదిన, పదవీ విరమణ, విదేశీ పర్యటన, స్వదేశాగమనం, అవార్డు గ్రహీతలకు శుభాకాంక్షలు, మీ ఆత్మీయులకు శ్రద్ధాంజలి, వ్యాపార, ఉద్యోగ ప్రకటనలు, బహిరంగ ప్రకటనలు, అతి తక్కువ ఖర్చుతో కొండత స్పందన లభించే క్లాసిఫైడ్ యాడ్స్ ఇవ్వదలచినచో మీరు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు : జి. శివుడు, యాడ్స్ మేనేజర్ - 9951602020

రంజిత్ కుమార్ - 90102 34478
కేశవులు - 90105 22215
శ్రీశైలం - 97051 35557
వెంకటయ్య - 90108 69797